శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన

**ఆత్మకూరు, మార్చి11, ప్రభాతవార్త :** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరులోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఉదయం 10గంటలకు 14వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. 10.30గంటలకు ప్రభుత్వ హైస్కూల్ ల్లో నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్ చేయూత సంబరాల్లో పాల్గొంటారని, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను పంపిణీ చేస్తారన్నారు. సాయంత్రం 4గంటలకు చేజర్ల మండలం మైపాటి వారి కండ్రిక లో జరిగే విజయీభవ యాత్రలో పాల్గొంటారని అనంతరం వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని, 5.30గంటలకు మండలంలోని వావిలేరులో జరిగే విజయీభవ యాత్రలో పాల్గొంటారని అనంతరం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

## కన్నుల పండగగా శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి రథోత్సవం







బుచ్చి మార్చి 11 ప్రభాతవార్త గోవింద.. .గోవిందా... అంటు శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి రథో త్సవం కన్నుల పం దగగా జరిగింది .బుచ్చిరెడ్డి పాళెం రామకృష్ణానగర్‌లోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వా రి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భా గంగా స్వామి వారి రథోత్సవం కన్నుల పండు గగా నిర్వహించారు. ఉదయం 9 గంటలపైన ఆల యం వద్ద నుండి బయలు దేరిన రథోత్సవం హౌ స్‌తోట ,చెన్నూరురోడ్డు, బస్టాండ్ సెంటర్ మీదుగా కొత్తబస్టాండ్ వరకు అంత్యంత వేడుకగా సాగింది. యువకులు కాషాయ జెండాలు చేతబట్టి గోవింద నామస్మరణ చేస్తు రథాన్ని లాగారు. మహిళలు రథం కింద టెంకాయలు వుంచి మొక్కులు తీర్చుకున్నారు. కొంతమంది మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. మద్యహ్నం 12 గంటలకు తిరిగి రథం ఆలయం వద్దకు చేరుకుంది. పెద్ద ఎత్తున చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది ఎంతో అప్రమత్తంగా వ్యవహారించి విద్యుత్ సరఫరా పునురు ద్ధించారు. గిరిజాహాల్ సెంటర్‌లో, బస్టాండ్ సెంటర్‌లో, వినాయకుడి గుడి సెంటర్‌లో అడుగుడగున భక్తులకు కూల్‌డ్రింక్స్, పులిహార, టమీటారైస్ వంటివి అందజేసి భక్తులకు సేదతీర్చారు. కార్యక్రమాలను కమీటి వారు పర్యవేక్షించారు. అనన్య హాస్పటల్ డాక్టర్ కామాక్షయ్య మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేసి భక్తులకు అందజేశారు. భక్తులు గిరిజాహాల్ సెంటర్‌లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

## టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డికి అడుగడుగునా జననీరాజనం



కావలి, మార్చి 11 ప్రభాతవార్త తెలుగుదేశం, జనసేన ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి సోమవారం కావలి ట్రంకురోడ్డులో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో జనం అడుగడుగునా స్వాగతంతో నీరాజనం పలికారు. కావలి పట్టణం బృందావనం కాలనీ నుంచి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ట్రంకురోడ్డులో వున్న ప్రతి వ్యాపారసంస్థలోకి వెళ్లి అక్కడ వున్న యజమానుల్ని, ఉద్యోగులను ఆప్యాయంగా పలకరించారు. అందరికి కరచాలనం చేస్తూ మ్యానిఫెస్టో అందజేశారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. వ్యాపారస్తులు ఆయనకు దుశ్సాలువాలు కప్పి పూలబొకెలు అందజేసి సత్కరించారు. మూడు దశాబ్దాలుగా కావ్యతో వున్న అనుబంధాన్ని వ్యాపారవర్గాలు గుర్తు చేసుకున్నాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు, కావలి నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన అవగాహన కల్పించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. కొన్ని చోట్ల ఇస్త్రి చేశారు. ఆటో ఎక్కారు. స్కూటీ నడిపారు. కూలీలతో మమేకమై జనం కష్టనష్టాలు తెలుసుకుంటూ ప్రచారం చేపట్టారు. వైసిపి సంక్షేమ పథకాలు ఎంతవరకు అందాయో వారి బాధల్ని తెలుసుకున్నారు. పది వేల రూపాయలు సాయం చేసి రెట్టింపు ట్రాఫిక్ జరిమానాలు విధిస్తున్నారన్న ఆటోవాలాల ఆవేదనలు విని చలించిపోయారు. దినసరి కూలి ఐదారు వందలు వస్తున్నప్పటికీ పెరిగిన ధరలతో వచ్చే ఆదాయం చాలక అప్పులపాలవుతున్నామని మహిళలు ఆవేదనలు వ్యక్తం చేశారు. బస్సు చార్జీలు వంద శాతం, ఇంటి టాక్స్, కరెంట్ బిల్లులు వంద శాతం పెంచి ఇల్లు గుల్ల చేస్తున్న జగన్ ప్రభుత్వంపై జనం మండిపాటును ఆయన గమనించారు. త్వరలో కష్టాలన్ని తీరుతాయని తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే కావలి పట్టణాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయిస్తానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి, జనసేన రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు, నియోజకవర్గ నేతలు, మండల నేతలు, వార్డు నాయకులు, పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ అభిమానులు భారీగా పాల్గొనడంతో ప్రచారం చర్చనీయాంశానికి దారితీసింది.

## కాకర్ల గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నెల్లూరు మార్చి 11, ప్రభాతవార్త-వైద్యం ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ గెలుపుకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యుడు, జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావు అన్నాడు. సోమవారం నగరంలోని కేవిఆర్ పెట్రోలు బంకు సమీపంలో ఉన్న అతిథి హోటల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా వెంకటరామారావు మాట్లాడుతూ పార్టీ నిర్ణయాన్ని ఎవరూ అగౌరవ పరచకూడదని, అధిష్టానం నిర్ణయమే నాకు శిరోధార్యమన్నాడు. కాకర్ల గెలుపు కోసం నాయకుడు, కార్యకర్త అనేది లేకుండా కష్టపడి పనిచేసి సురేష్‌ని ఎమ్మెల్యేగా 50వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించాలన్నాడు. మొదట కాకర్ల సురేష్, బొల్లినేని వెంకటరామారావుకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందించి సన్మానించాడు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ చెంచలబాబుయాదవ్, మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు మన్నేటి వెంకటరెడ్డి, చంద్ర మధుసూదన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్, లక్ష్మీనారాయణ, మల్లంపాటి వెంగయ్య, పాలకొల్లు విజయభాస్కర్‌రెడ్డి, ఎనిమిది మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,.

## రంజాన్ ఉపవాసాలు ప్రారంభం

**మనుబోలు, మార్చి 11, ప్రభాతవార్త** ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ వచ్చేసింది. రంజాన్ మాసం ఉపవాసాలు మంగళవారం నుండి మొదలు కానున్నాయి. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా రంజాన్ ఉపవాస దీక్షల నెలవంక దర్శనం కోసం ఎదురు చూస్తున్నారు. ఈసారి మంచి ఎండాకాలంలో రంజాన్ నెల ప్రారంభం కావడం ముస్లింలకు ఉపవాసాలకు కఠినతరం కానుంది. అయినప్పటికి అల్లా కోసం ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షకు సిద్ధమవుతున్నారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే రంజాన్ మాసాన్ని ముస్లిం కుటుంబాలు భక్తి శ్రద్దలతో 40 రోజుల పాటు ఉపవాస దీక్షను ఆచరిస్తారు. మండలంలోని మనుబోలు, కోదండరామపురం, కాగితాలపూరు, మడమనూరు, కొలనకుదురు, బద్దివోలు, వీరంపల్లి గ్రామాల్లో ఎక్కువగా ముస్లింలు రంజాన్ ఉపవాసాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

# జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ నేడు ప్రారంభం



**బిట్రగుంట, మార్చి 11 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె వద్ద 288.80 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న షిపింగ్ హార్బర్‌ను ఈ నెల 12వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణ చెప్పారు. బోగోలు ఎంపిడివో కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించే షిపింగ్ హార్బర్ కార్యక్రమాన్ని వీక్షించేందుకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో సాగర మాల పథకాల కింద 288.80 కోట్ల రూపాయల వ్యయంతో షిపింగ్ హార్బర్ నిర్మాణాన్ని మారిటైన్ బోర్డు పర్యవేక్షణలో నిర్మించడం జరిగిందన్నారు. ఈ హార్బర్ వినియోగంలోకి వచ్చిన తర్వాత 1250 బోట్లు నిలిచేలా ఫ్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసినందు వల్ల మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు, మర్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడనున్నామని పేర్కొన్నారు. మత్స్య సంపద వల్ల అనేక పరిశ్రమలు కూడా ఇక్కడ అనుబంధంగా ఏర్పాటు కానున్నాయన్నారు. దీంతో 6 వేల 100 తీర ప్రాంత మత్స్యకారులకు ప్రయోజనం కలుగుతుం దన్నారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మత్స్య కారుల చిరకాల కోరిక నెరవేరడం పట్ల మత్స్య కారులు తమ సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేసున్నారన్నారు.

**వర్చువల్ ప్రారంభం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష...** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో షిపింగ్ హార్బర్ వర్చువల్‌గా ప్రారంభిస్తుండటంతో అందుకు సంబంధించి హాజరయ్యే రాష్ట్ర, జిల్లా ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని స్క్రీన్ ద్వారా వీక్షించేందుకు చేసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ హరినారాయణ ఉన్నతాధికారులతో సమీక్షించారు. బోగోలు ఎంపిడివో కార్యాలయంలో ఉన్నతాధికారుల సమావేశంలో పలు సూచనలు చేశారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సంబంధిత శాఖ అధికారులందరూ తమవంతు బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం 12వ తేది మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించబడుతుందని అధికారికంగా తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, కావలి ఆర్డీవో శీనానాయక్, మత్స్యశాఖ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**దశాబ్దపు కల నెరవేరడం హర్షణీయం...** బోగోలు మండలం జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ అనతికాలంలోనే నిర్మాణం పూర్తి చేసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అంకితం చేయనుండటంతో మత్స్యకారుల దశాబ్దపు కల నెరవేరడం ఎంతో సంతోషంగా వుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం ఎన్నికల సమయంలో మత్స్యకారులను మభ్యపెట్టేందుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మత్స్యకారుల జీవనస్థితిగతులు మెరుగుపరిచేందుకు ఈ నిర్మాణాన్ని ఎన్ని అడ్డంకులు సృష్టించినా మత్స్యకారులకు ఇచ్చిన మాటకు పనులు పూర్తి చేయించి జాతికి అంకితం చేస్తున్నామన్నారు. మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మత్స్యకారులంతా రుణపడి వుండాలన్నారు.

## అర్జీలను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలి



**నెల్లూరు అర్బన్, మార్చి11, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం స్పందనలో వచ్చే అర్జీలను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాంలో కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్, డిఆర్‌ఓ లవన్న, జడ్పీ సీఈవో కన్నమనాయుడు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేసి త్వరతగతిన అర్జీదారులను సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుతున్న విజ్ఞప్తులను నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో సుస్మిత, డిఎమ్‌హెచ్‌ఓ పెంచలయ్య, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా లాండ్ సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్, మెప్మా పిడి రవీంద్ర, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ సిద్ధానాయక్, డిసిహెచ్‌ఎస్ రమేష్‌నాధ్, ఐసీడీఎస్ పిడి హేనాసుజన్, హౌసింగ్ పీడీ నాగరాజు, బీసీ వెల్ఫేర్ అఫీసర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ ఉపవాసాలకు సౌకర్యాలు కల్పించండి



**నెల్లూరు, మార్చి11(ప్రభాతవార్త), కార్పోరేషన్** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకోని నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వున్నటువంటి అన్ని డివిజన్లు యందు ఉపవాస దీక్షలు నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, వసతులు, సౌకర్యాలనుప్రణాళికాబద్ధంగా కల్పించాలని నెల్లూరు కార్పోరేషన్ నగర మేయర్ స్రవంతి అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మేయర్ స్రవంతి, కమిషనర్, ముస్లిం, మత ప్రతినిధులతో రంజాన్ పండుగ నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ నెలరోజులు పాటు తీసుకోవల్సిన అన్ని డివిజన్లు యందు ప్రత్యేక చర్యలు, వివిధ సమస్యలు, సలహాలను ప్రజాప్రతినిధులు, ముస్లింమత పెద్దలు మేయర్, కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని డివిజన్లు అందు వున్న మసీదులు ప్రాంగణాలను ఫినాయిల్, బ్లీచింగ్, తదితర వాటితో శుద్ధి చేయాలని, పెద్ద మసీదుల వద్ద షామియానాలు, కాలువల వద్ద దోమల నివారణకు చర్యలు, ట్రాఫిక్ సమస్యలు, మంచినీటి సరఫరా, అవసరమగు చోట వాటర్ ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరా, మసీదుల వద్దడస్ట్ బిన్లు, ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని ప్రతిపాధించారు. మసీదుల పరిసర ప్రాంతాలలో పందులు వీది కుక్కల సంచారాన్ని నియంత్రించాలని కోరారు. దోమల నివారణకు ఫాగింగ్ అయిల్‌బాల్స్ పిచికారి వంటి చర్యలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కోరారు. మసీదుల సమీపంలో వీధి దీపాలకు అవసరమైన మరమత్తులు చేయించి ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని చూసించారు. నెల్లూరునగరపాలక సంస్థ నుంచి సరఫరా అవుతున్న మంచి నీటిని ఉపవాస దీక్షలకు అనుగుణంగా నిర్ధేశించిన సమయాల్లో విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అవసరమైన ప్రాంతాలకు మంచినీటి సరఫరా చేసేందుకు ట్యాంకర్‌లనువినియోగించుకునేందుకు వీలుగా నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ముస్లింసామాజిక సిబ్బందికి నెల రోజుల పాటు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని వారు కోరారు. ముస్లీం ప్రతినిధులుసూచించిన అన్ని ప్రతిపాధనలకు మేయర్ సానుకూలంగా స్పందించి తగిన విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులనుఆదేశించారు. రాష్ట్ర పండుగగా గుర్తింపు పోందిన బారాషాహీద్ దర్గా గంధమమహోత్సవాన్ని గత ఏడాది ప్రతిష్టాత్మకంగానిర్వహించామని, చక్కటి ప్రణాళికతో రంజాన్ దీక్షలకు అన్ని సౌకార్యలు కల్పిస్తామని మేయార్ తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఖలీల్ అహమద్, విజయడైరి ఛైర్మన్ కోండ్రెడ్డి రంగా రెడ్డి, కార్పోరేటర్లు కో ఆప్షన్ మెంబర్లు, భారాషాహీద్ దర్గా కమిటీ ఛైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు, మైనారిటీ అధికారులు, నగరపాలక సంస్థ అధికారులు, ముస్లీం మత పెద్దలు పాల్గోన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా అక్కచెల్లెమ్మలకు జగనన్న చేయూత



కందుకూరు, మార్చి11, ప్రభాతవార్త వరుసగా నాలుగో ఏడాది వైయస్సార్ చేయూత చెక్కు పంపిణీ కార్యక్రమం శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ కందుకూరు పురపాలక సంఘం మెప్మా నందు 2362 లబ్ధిదారులు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందని, అక్కచెల్లెమ్మలు ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తుంది రాష్ట్రవ్యాప్తంగా అక్కచెల్లెమ్మలు కలలు కన్న స్వరాజ్యం తెచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి అక్కచెల్లెమ్మల తరుపున అభినందనలు తెలుపుకుంటున్నారన్నారు .2019ఏప్రిల్ 11వ తేదీ వరకు మహిళల సంఘాల రుణాలు ఎంత బకాయి ఉంటే అంత బకాయి నాలుగు విడతల్లో చెల్లిస్తాను అని జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మన అందరి ప్రభుత్వం మన జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎటువంటి కులం, మతం, వర్ణం, వర్గం లేకుండా పార్టీలకు అతీతంగా అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులు ఖాతాల్లో నగదు జమ చేసిన ఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వైసీపీ ముఖ్యనేతలు ,నాయకులు, మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## బీజేపీ కార్యాలయానికి వెళ్ళిన వీపిఆర్



నెల్లూరు మార్చి 11, ప్రభాతవార్త-వైద్యం భారతీయ జనతా పార్టీతో టీడీపీ పొత్తు పెట్టుకోవడంతో సోమవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెళ్ళాడు, అక్కడ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి, కిసాన్‌మోర్చా జాతీయ అధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, పుట్టేటి సురేంద్రరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయకుడు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి శాలువా కప్పి, పూలబొక్కేని అందచేసి సన్మానించారు. అనంతరం వీపిఆర్ బీజేపీ కార్యకర్తలు, నాయకులందరూ నెల్లూరు ఎంపీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నా గెలుపుకి కృషి చేయాలని కోరాడు. నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానన్నాడు. అందుకు వారు తమ మద్దతు మీకు పూర్తిగా ఉంటుందని ఆయనకి వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఉదయగిరి



నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న కదిరి వెంకటరంగారావు వేమిరెడ్డికి శాలువా కప్పి, పూలబొక్కేని అందచేసి సన్మానించాడు.

## జై భారత్ పార్టీ నుండి కావలి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా




కావలి, మార్చి 11 ప్రభాతవార్త జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జై భారత్ పార్టీ అభ్యర్థిగా కావలి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నానని ముప్పసాని నరేంద్ర తెలిపారు. కావలి నియోజకవర్గంలోని ప్రజలు, యువత ఆశీర్వదించాలని ఆయన కోరారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జై భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాకినేని అరుణ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ యూత్ అధ్యక్షులు ఎస్. సిద్దు, కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పసాని నరేంద్ర మాట్లాడారు. ఉన్నత విద్యావంతుడు, పోలీస్ శాఖలో ఉన్నత పదవులు నిర్వహించిన జైడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జై భారత్ పార్టీ పురుడుపోసుకోవడం చాలా ఆనందంగా వుందన్నారు. జై భారత్ పార్టీ జేడీ లక్ష్మీనారాయణ స్థాపించింది కాదని ప్రజలలో నుంచి పుట్టుకొచ్చిన పార్టీ అన్నారు. రాష్ట్రంలోని యువత ఒక్కసారి జేడీ లక్ష్మీనారాయణ ఆశయాలను చూసి ఆయనను బలపరిస్తే ఈ రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అవినీతి, డ్రగ్స్, రౌడీయిజం, పర్యావరణం విధ్వంసం లేని ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనే మా ధ్యేయమన్నారు. ప్రతి గ్రామానికి రోడ్ల నిర్మాణం, మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రతి ఇంటికి సబ్సిడీపై సోలార్ విద్యుత్, రైతు పారిశ్రామికవేత్తగా మారడానికి భూముల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు చేయూతనిస్తామన్నారు. చిన్నమధ్యతరగతి పరిశ్రమలు తీసుకొచ్చి, కుటీర పరిశ్రమలతో పేద ప్రజలను ఆదుకుంటామన్నారు. కావలి ప్రాంతంలో వున్న సమస్యలను గత 20 రోజులుగా అనేక గ్రామాలో పరిశీలించామన్నారు. పందుల బెడద, దోమల బెడద, మంచినీరు అందక, రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. పెద్దపవని బ్రిడ్జి అసంపూర్తిగా వదిలివేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి సమస్యలు గుర్తించామని రాబోయే ఎన్నికలలో జై భారత్ పార్టీని బలపరిచి మమ్మల్ని చట్టసభలకు పంపిస్తే కావలి పట్టణంలోని సమస్యలను, నిరుద్యోగ యువతతో పాటు పేద ప్రజలను ఆదుకుంటామని తెలిపారు. యూత్ కమిటీ, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ యం. అజయ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధికి సేవా సంస్థలు చొరవ చూపాలి




కావలి, మార్చి 11 ప్రభాతవార్త మహిళల స్వయం ఉపాధికి సేవా సంస్థలు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా వుందని కావలి డివిజన్ పంచాయతీ అధికారిణి రాధామాధవి పిలుపునిచ్చారు. చేతన ఫౌండేషన్ సహకారంతో శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కుట్టుమిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాధామాధవి హాజరై మాట్లాడారు. మహిళాభ్యుదయానికి సేవా సంస్థలు ఇచ్చే సహకారంతో సమాజాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ మాధవి ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి. శారద మాట్లాడుతూ ఇలాంటి సేవలు బహు అరుదుగా వుంటాయన్నారు. కావలి పట్టణంలో పొన్నగంటి మాధవికే ఇలాంటి ఘనత దక్కుతుందన్నారు. మహిళలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాధవి సేవలు మరింత విస్తృతం చేయాలన్నారు. చేతన సంస్థ ప్రతినిధి రషీద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 15 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. శ్రీ సాయి ట్రస్ట్ మాధవి మాట్లాడుతూ చేతన సంస్థ సహకారంతో తాము ఇప్పటికి మూడు సార్లు కుట్టు మిషన్లు పంపిణీ చేశామన్నారు. ఆ సంస్థ నేతృత్వంలో వెనిగళ రవికుమార్ సౌజన్యంతో మూడవ సారి ఈ అవకాశం లభించిందని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి రవికుమార్, శ్రీ సాయి ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రామాపురం



వరికుంటపాడు, మార్చి 11, ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కనీ విని ఎరుగని రీతిలో రామాపురం పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 4 కోట్ల రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామనీ సచివాలయ కన్వీనర్ దారపునేని చెన్నరాయుడు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ గ్రామంలో ఇప్పటికే నాడు నేడు క్రింద ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో 2 కోట్ల రూపా యలతో అభివృద్ధి చేశామనీ, సచివాలయం, రైతుభ రోసా కేంద్రం, హెల్త్ సెంటర్ లు కోటి రూపా యలతో నిర్మాణాలు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామనీ. అలాగే జలజీవన్ మిషన్ కార్యక్రమములో 55 లక్షలతో త్రాగునీటి పనులను చేపట్టామనీ, జగనన్న లేవుట్ల ను 30 లక్షల తో ప్రజలకు అందజేసామనీ అందులో 22 మంది లబ్దిదారులు గృహాలను వేగవంతంగా నిర్మించుకుంటున్నారన్నారు. అలాగే గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమములో భాగంగా 40 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నామనీ రామాపురం బిసి కాలనీ లో 15 లక్షల రూపాయలు, హుస్సేన్‌నగర్ లో 8 లక్షల తో, కాకొల్లువారిపల్లి ఎస్సీ కాలనీలో 6 లక్షలు, ఎస్టీ కాలనీ లో 6 లక్షల తో, బీసీ కాలనీలో 5 లక్షల రూపాయలు వెచ్చించి సిమెంటు రోడ్లు వేస్తున్నామనీ, గతంలో ఏ ప్రభుత్వ హయంలో ఇంత అభివృద్ధి జరగలేదని నేడు జగనన్న ప్రభుత్వంలో, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రామాపురం పంచాయతీ శరవేగంగా అభివృద్ధి చేస్తున్నామనీ సచివాలయ కన్వీనర్ దారపునేని చెన్నరాయుడు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమములో తనతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ మేడసాని చెన్నకేశవులు, రాయవరపు మధుసూధన్‌రావులు ఎంతగానో కృషి చేస్తున్నామనీ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో గ్రామంలో సామాన్య ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలు అందజేసేందుకు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నేతృత్వంలో ముందుకు సాగుతామనీ ఆయన తెలిపారు. అనంతరం రామాపురం బీసీ కాలనీ లో 15 లక్షల రూపాలయతో జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని దారపునేని చెన్నరాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమములో యువ నాయకుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మోటారుబైక్‌ను ఢీ కొన్న కారు ....ఇద్దరికి తీవ్రగాయాలు



**వరికుంటపాడు, మార్చి 11, ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న ఓ కారు మోటారుబైక్ ఢీ కొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన స్థానిక తహశీల్దార్ కార్యా లయ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పామూరు నుండి 565 వ జాతీ య రహదారి పై దుత్త లూరు వైపు వేగంగా వెళ్తున్న కారు, అదే సమీపంలో తహశీల్ధార్ సమీపంలోని ఎస్టీ కాలనీ లో నుండి బైక్ జాతీయ రహదారి పైకి రావడంతో ప్రమాదపు శాత్తు బైక్‌ను కారుఢీ కొట్టిందని, ఈ ప్రమాదంలో వరికుంటపాడు గ్రామానికి చెందిన బిరుదురాజు సుబ్బరాజు, కాకి హరి లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన కారు ఆపకుండా వెళ్ళారు. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం స్థానిక వైద్యశాలకు తరలించి, అక్కడి నుండి ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. పరారైన కారు ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ట్రాక్టర్ ఢీకొని మోటారు సైక్లిస్టు మృతి

ఉలవపాడు, మార్చి 11, ప్రభాతవార్త మోటారు సైక్లిస్టును రాంగ్ రూట్‌లో వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టి మోటారు సైక్లిస్టు మృతి చెందిన సంఘటన ఉలవపాడు మండలం చాగల్లు వీరేపల్లి మార్గ మధ్యలో జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. ఈ ప్రమాదంలో అద్దంకి మడలం కే.రాజుపాలెంకు చెందిన నువ్వుల సాయి తేజ(24) అక్కడికక్కడే మృతి చెందాడు. సాయి తేజ తన స్వగ్రామం అయినా కే.రాజుపాలెం నుంచి నెల్లూరు వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సాయి తేజను పోస్టుమార్టం నిమిత్తం ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ కేసును ఎస్సై బాజీరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాకర్లపాలెంలో యువకుడు ఆత్మహత్య

వలేటివారిపాలెం మార్చి 11 ప్రభాతవార్తమండలంలోని కాకర్లపాలెంకు చెందిన పెయ్యల మాధవ (35) అనే యువకుడు సోమవారం సాయంత్రం 4గం॥ ప్రాంతంలో ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గ్రామ శివార్లలో పురుగుమందుతాగి పడి ఉండగా పశువుల కాపరులు చూసి 108అంబులెన్స్‌కి సమాచారం ఇచ్చారు. దీంతో వలేటివారిపాలెంకు చెందిన అంబులెన్స్ సిబ్బందిరాజశేఖర్, సుధీర్‌లు హుటాహుటిన సంఘటనాస్థలికి చేరారు. ప్రథమచికిత్స చేసి, బాధితుడుని వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్యకే oద్రంకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాణాపాయం ఉండకపోవచ్చని రాజశేఖర్ తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వేళలు పాటించని అంగన్‌వాడీ అధికారుల పర్యవేక్షణ కరువు



వరికుంటపాడు, మార్చి 11, ప్రభాతవార్త : చిన్నారులకు పౌష్టికాహారం అందించి, ఆట పాటలతో విద్యభ్యాసానికి బాటలు వేసేందుకు, గర్భవతులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్యకంగా అంగన్‌వాడీ వ్యవస్థను చేపట్టగా, వరికుంటపాడు మండలంలో అధికారుల పర్యవేక్షణ కరువో లేక సిబ్బంది నిర్లక్ష్యమో తెలియదు కాని అంగన్‌వాడీ కేంద్రాలు సమయపాలన పాటించడం లేదనే విమర్శలు గుప్పిస్తున్నాయి. సోమవారం మండలంలోని రామాపురం బిసి కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం వేళలు పాటించకుండా మధ్యాహ్నం 12.30 గంటలకే సిబ్బంది తాళాలు వేసి వెళ్ళి పోయారు. నిబంధనలు ప్రకారం ఉదయం 8.45 నిమిషాల నుండి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాలను తెరిచి సిబ్బంది అందుబాటులో ఉండాలి. అయితే అక్కడి ఉద్యోగులు మాత్రం ఎంచక్కా మధ్యాహ్నం కే తాళాలు వేసి వెళ్ళిపోవడం ఆ అంగన్‌వాడీ కేంద్రం పనీతీరును ఎండగడుతుంది. ఈ కేంద్రంలో ప్రతినిత్యం ఇలాగే జరుగుతున్నట్లు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాబట్టి ఇప్పటికైన ఉన్నతాధికారులు దృష్టి సారించి సమయానుకూలంగా కేంద్రాలను నిర్వహించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వెంకటేష్ యాదవ్‌కు ఏపీ పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం



**తోటపల్లిగూడూరు, మార్చి 11, ప్రభాతవార్త** మండలంలోని వీలుకానిపల్లి గ్రామానికి చెందిన గోపిరెడ్డి వెంకటేష్‌యాదవ్‌ను ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. సోమవారం తిరుపతిలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. వెంకటేష్ యాదవ్ విద్యావంతులు కావడంతో పంచాయతీ రాజ్ వ్యవస్థపై అవగాహన సర్పంచ్‌ల సమస్యలపై జిల్లాలో అనేక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈయన ప్రతిభను దృష్టిలో పెట్టుకుని యువకుడైన గోపిరెడ్డి వెంకటేష్ యాదవ్‌ను ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగినట్లు తెలుస్తుంది. రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల మండలంలోని సర్పంచ్‌లు, స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనకు లభించిన గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వహించి న్యాయం చేస్తానని గోపిరెడ్డి హామీ ఇచ్చారు.

## అవయవదానంతో మరణించిన జీవించడమే



నెల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త విద్య సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు(ఎస్‌పీఈసీటీ) నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం నెల్లూరు టౌన్ హాల్‌లో దమ్ము పద్మమ్మ అధ్యక్షతన కోలా సుజాత ఏర్పాటు చేశారు. ప్రధాన వక్తగా స్పెక్ట్ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మీ ముఖ్య అతిధిగా నెల్లూరులోని ఏపీఎస్ఆర్ వైద్య కళాశాల, అనాటమీ విభాగం డాక్టర్ శ్రావణి హాజరయ్యారు. వీరిరువురు బాడీడొనేషన్, పేపర్స్ గురించి వివరించారు. దమ్ము పద్మమ్మ మూఢనమ్మకాల నిర్మూలనలో భాగంగా శరీర అవయవదానం ఒక వినూత్న చైతన్యం అని దీనిపై ప్రజలలో మరింత అవగాహన పెంచాలన్నారు. జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ గూడూరు సీతా మహాలక్ష్మీ మాట్లాడుతూ ఈ ట్రస్టు సమాజ సేవకు పూర్తిగా అంకితమైన ట్రస్టు అని మరణించిన జీవించడమే స్లోగన్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెక్ట్ జనవరి మార్చి సమాచార బెలిటెన్, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నెల్లూరు జిల్లా స్పెక్ట్ కమిటీ సభ్యులు డాక్టర్ గూడూరు సీతా మహాలక్ష్మిని డాక్టర్లను శాలువా మెమోంటోలతో సత్కరించారు. నెల్లూరు జిల్లా కార్యవర్గ కమిటీ అధ్యక్షులుగా దమ్ము పద్మమ్మ, ఉపాధ్యక్షులు ఎస్. నారాయణమ్మ, ప్రధాన కార్యదర్శిగా కుదారి మస్తాన్, కోశాధికారిగా కోలా సుజాత, గౌరవ సలహాదారులుగా డాక్టర్ రాచపాలెం రఘులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి మురళి, జి. రమణయ్య, లక్ష్మీ, నారాయణమ్మ, హేమలత, దేవిక, జయప్రద, అమూల్య, ధనలక్ష్మీ, ఉష, కమర్జాన్ వారితో పాటు పాల్గొన్న రాయప్ప తనతో పాటు కుటుంబంలో శరీర అవయవదానం చేస్తానని ప్రకటించారు.

## అంబేద్కర్ మిషన్‌ఆధ్వర్యంలో ఘనంగా శ్రీశ్రీ శాయాజీ రావు గైక్వాడ్ జయంతి వేడుకలు



నెల్లూరు టౌన్, మార్చి 11, ప్రభాతవార్త నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ మిషన్ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బరోడా మహారాజు శ్రీశ్రీ శాయాజీ రావు గైక్వాడ్ 162 వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ చిరంజీవి బీసీ వెల్ఫేర్ డీడీ వెంకటయ్య, సాంఘిక సంక్షేమ శాఖ రిటైర్డ్ సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారి కాశీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ దళిత బిడ్డలను ఉన్నత చదువులు చదివించి అత్యున్నత స్థానానికి చేర్చాలని పిలుపునిచ్చారు. మహనీయులను స్మరించుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్య కోసం బరోడా మహారాజు ఎంతో సహాయం చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మిషన్ చైర్మన్ తిరువళ్లూరు వర్కింగ్ చైర్మన్ వైకుంఠం రామకృష్ణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కమిటీ సభ్యులు అలగల ప్రభాకర్, అంబేద్కర్ మిషన్ ప్రధాన కార్యదర్శి టి. పవన్‌కుమార్, ఎం. పెంచలయ్య, వి. చెన్నయ్య, పైనం నరసయ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు, పలువురు అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవం



ఉలవపాడు, మార్చి 11, ప్రభాతవార్త ఉలవపాడు మండలం భీమవరం జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్లో వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను ప్రధానోపాధ్యాయుడు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యర్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రసాద్, హనోక్, మస్తాన్ వలి, హేమలత, చిట్టిబాబు, సుబ్బారావు, లలిత, హనుమంతరావు, విద్యార్థులు పాల్గొనగా ఈ కార్యక్రమాన్ని మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద అసౌకర్యాలు లేకుండా చూడాలి



ఉలవపాడు, మార్చి 11, ప్రభాతవార్త ఉల వపాడు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యా లు లేకుండా చర్యలు చేపట్టాలని తహశీల్దార్ ఏవీపీ చంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బం దితో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల ముఖ ద్వారం వద్ద తప్పనిసరిగా ఆయా పోలింగ్ స్టేషన్ల నెంబర్లు రాయాలన్నారు. దివ్యాంగులకు అనుకూలంగా ర్యాంపులు నిర్మించడంతో పాటు పోలింగ్ కేంద్రాల్లో గాలి, వెలుతురు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్‌లు వీరయ్య, రాము, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## స్పందనలో ఎమ్మార్వోకు పలువురు అర్జీలు అందజేత



ఉలవపాడు, మార్చి 11, ప్రభాతవార్త సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని ఉలవ పాడు ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ ఏవీపీ చంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో గల పలువురు పలు భూసమస్యలకు సంబంధించిన సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మార్వో చంద్రారెడ్డికు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అర్జీల ఊపంలో వచ్చిన సమస్యలను తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిశీలించి వాటి పరిష్కారం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. కావున ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష



ముత్తుకూరు, మార్చి11, ప్రభాతవార్త తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్షలాంటిదని అంగన్వాడీ సూపర్వైజర్ సుబ్బమ్మ అన్నారు. నారికేళ్లపల్లి పంచాయతీలో పౌష్టిక పక్షోవాలు కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ తల్లిపాలు తాగించడంవల్ల బిడ్డలు ఆరోగ్యంగాఉంటారన్నారు. బాలిం తల కు, తల్లులకు ప్రభుత్వం ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఎక్కువ పోషిక విలువలు కలిగిన ఆహారం గర్భవతులు తీసుకోవాలని, పుట్టబోయే బిడ్డకూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జి. మాధవిలత, డి. సుమతి, బి. కృష్ణమ్మ, ఎమ్ఎస్‌కె ప్రభావతి, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుడిసెలు తొలగించిన వారిపై చర్యలు చేపట్టండి



ఉదయగిరి, మార్చి11, ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని తహ శీల్దార్ కార్యాలయం ఎదుట ఉద యగిరి మండలం తిరుమ లా పురం గ్రామానికి చెందిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ప్రజ లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా తమ పూర్వీకుల నుండి గుడెసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న తమను అక్కడి నుండి దౌర్జన్యంగా తొలగించే విధంగా అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మమ్మలి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. సర్వేనెంబర్ 68,69,70 లలో గుడెసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నామని, ఆ సర్వే నెంబర్‌పై తనకు పూర్తి అధికారం ఉందని ఆ వ్యక్తి ఇప్పుడు ఆ విధంగా ప్రవర్తించడం దుర్మార్గమని తెలిపారు. అతని దౌర్జన్యం గురించి ఉదయగిరి తహశీల్దార్ నెహ్రూబాబుకు వినతిపత్రం అందించామని, అధికారులు తగిన విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేసి కలెక్టర్‌ను కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ వినిత




ఉదయగిరి, మార్చి11, ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని బిసి కాలనీలోని పాఠశాలలో గండి పా లెం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యురాలు డాక్టర్ వినిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆమె మాట్లా డుతూ రుగ్మతల నియంత్రణ కార్యక్ర మంలో సర్వే నిర్వహించి ఆయోడిన్ లోపం ఉన్న విద్యార్థులకు తగిన వైద్య సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. దాదాపుగా 90మంది విద్యార్థినీ విద్యార్థిలకు అందుతున్న ఆయోడిన్ పరిమాణాన్ని అంచనా వేసి వారికి అందుతున్న ఉప్పును పరీక్ష నిమిత్తం శాంపిల్స్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆయోడిన్ లోపం వలన వచ్చే వ్యాధులైన గాయటర్, థైరాయిడ్ పలు వ్యాధులమీద అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సేవామూర్తులను ఘనంగా సత్కరించిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, మార్చి 11 ప్రభాతవార్త** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి తుఫాన్‌నగర్‌లోని సంయుక్త నృత్య నిలయంలో సోమవారం 10 సంవత్సరాలుగా ఈ సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తున్న సేవామూర్తులను ఘనంగా సత్కరించారు. సేవా మూర్తులు విశ్రాంత ప్రధానోపాధ్యాయిని ఎల్ఐఆర్ లీలావతి, పాదర్తి ప్రమీల, వడ్డి సంతోషం, బుర్లా భారతి, డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ ప్రమీల, డాక్టర్ కర్నాటి నాగభార్గవి, బిసి హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి విజయలక్ష్మి, స్కూల్ అసిస్టెంట్ జి.కళ్యాణి, కరెంట్ ఆఫీసు ఉద్యోగి పి.ఉషారాణి, అధ్యాపకురాలు ఎన్.వి.సౌందర్యలను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు గతంలో పోలిస్తే నేడు అన్ని రంగాలలో ముందుకుపోతున్నారన్నారు. కొన్ని చోట్ల ఇంకా మహిళలపై వివక్షత చూపుతున్నారన్నారు. మహిళలకు చదువు ఎందుకు,ఎంత చదువుకున్నా వంటింట్లోకి వెళ్లాలే కదా అని చదువుకు దూరం చేస్తున్నారన్నారు. మహిళలు చదువుకునేందుకు ప్రోత్సాహన్ని ఇవ్వాలన్నారు.ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినా మార్పు రాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ సభ్యులు డాక్టర్ బి.సతీష్, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ పి.శివప్రసాద్‌రెడ్డి, పాదర్తి వెంకటేశ్వర్లు, బుర్లా రఘుకుమార్‌రెడ్డి, యం.అజిత్‌బాబు, ఎం.వి.యన్.ప్రసాదరావు,షేక్ ఖాదర్‌బాషా, నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, పి.వి.సాయితేజ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సంయుక్త నృత్య కళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖిత పాల్గొన్నారు. నృత్య కళానిలయం చిన్నారులు తమ నృత్యాలతో అలరించారు.

## గర్బవతులు ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలి



**కావలి రూరల్, మార్చి 11 ప్రభాతవార్త** గర్బవతులు ఆరోగ్యవంతంగా వుండి ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని కావలి వెంగళరావునగర్ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ లక్ష్మిలు తెలిపారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద వెంగళరావునగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ, వెంగళరావునగర్ పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్లు రమ్య, లక్ష్మిలు మాట్లాడారు. గర్బవతులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటే మాతృ, శిశు మరణాలు నివారించవచ్చని తెలిపారు. రక్తహీనతను అధిగమించాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ వారు ఐరన్ పాలిక్, కాల్షియం, విటమిన్స్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, దేవరపల్లి సుభాషిణి, సివో ప్రసాద్, సూపర్‌వైజర్ సుగుణమ్మ, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు, గర్బవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**జలదంకి,మార్చ్11,ప్రభాతవార్త:** అన్నవరం గ్రామానికి చెందిన కొమరం మల్లికార్జున (45)అనే వ్యక్తి సోమవారం చెట్టుకుఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గ్రామస్తుల కదనం మేరకు మృతుడు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తుంటాడు. ఏమైందో ఏమోకానిక్వారి ఫైబాగాన పొలాలలో చెట్టుకు వేలాడు తుం డడం పశువుల కాపరులు కంటపడింది.విషయం గ్రామంలో గుప్పు మంది.మల్లికార్జునగా గుర్తించి కుటుంబసభ్యులకు తెలియజేశారు. వారు లబోదిబోమంటు వెళ్ళి పరిశీలించి శోకసంద్రంలో మునిగి పోయారు.ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు,విషయం తెలు సుకున్న జలదంకి ఎస్.ఐ ఆదిలక్ష్మి గట్టుపల్లి వి.ఆర్.ఒ శివప్రసాద్‌లు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీ లించారు పోస్టుమార్టమ్ నిమిత్తం కావలి ఏరియావైద్యశాలకు తరలించారు.కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్.ఐ తెలియజేశారు.కాగా మృతునికి భార్య ఒక కుమారుడు వున్నారు.

## రోటరీ క్లబ్ ద్వారా వంద కంప్యూటర్‌లు ఏర్పాటు



**కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త** : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ నెల్లూరు సహకారంతో వంద కంప్యూటర్లను త్వరలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కె. రవిశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో రోటరీ క్లబ్‌కు సంబంధించిన 11 మంది విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ రోటరీ క్లబ్ అనేది ఎటువంటి రాజకీయ సంస్థ కాదని, కేవలం స్వచ్ఛందంగా సామాజిక సేవలు చేయడమే దీని యొక్క పరమావధి అన్నారు. త్వరలో ఈ పాఠశాలకు బైజూస్ యాప్ కూడా కంప్యూటర్‌లో డౌన్‌లోడ్ చేసేలా తమవంతుగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు తమవంతుగా ప్రోత్సాహంకాలు అందించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, నల్లపరెడ్డి రజిత్ కుమార్‌రెడ్డిల ద్వారా సర్టిఫికెట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తికి అందజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ గవర్నర్ సమీవుల్లా, ఇనమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



**పాటూరు( కోవూరు), మార్చి 11 ప్రభాతవార్త** : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్బవతులు, బాలింతలు తప్పనిసరిగా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడమే కాకుండా అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న వైఎస్సార్ పోషణ కిట్లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరు మండలం పాటూరు అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషకాహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్బవతులు, బాలింతలు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, ఎక్కువగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా చిరుధాన్యాల పట్ల కూడా వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని తినడం వలన వారిలో పౌష్టికాహార పాళ్లు ఘననీయంగా పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో లభించే ఆకుకూరలు, ఇతర పౌష్టికాహారాల డిస్‌ప్లేను కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ప్రసూన, ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## గాయపడ్డ కల్లుగీత కార్మికునికి 10 వేలు వితరణ



**కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త** : అనంత సాగరం మండలం లింగంగుంట గ్రామానికి చెందిన దాసరి వెంకట య్య అనే కల్లు గీత కార్మికుడు తాడిచెట్టు గీస్తూ ప్రమాద వశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. సర్జరీ చేసు కుని కోవూరు గ్రామంలో తమ కుమారుడు ఇంటి దగ్గర ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో వెంకటయ్యను నెల్లూరు జిల్లా గౌడ కల్లు గీత పారిశ్రామిక సంఘం, గౌడ్ సేవా సమితి ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత కోసూరు గోవిందయ్య గౌడ్ ఆశయ సాధన నిమిత్తం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రాజశేఖర్ గౌడ్ పర్యవేక్షణలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు టి. ప్రభాకర్ గౌడ్, గాయపడిన కల్లు గీత కార్మికుడు వెంకటయ్యను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, యువత అధ్యక్షులు రాజు గౌడ్, కోశాధికారి గోవిందు గౌడ్, ఉపాధ్యక్షులు వంశీ కృష్ణ గౌడ్, జిల్లా సంఘం సభ్యులు సుబ్బరాయుడు, కోనేటి మునిరత్నం, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి , సంక్షేమం వైసీపీ ప్రభుత్వంలోనే



**పోతిరెడ్డిపాలెం(కోవూరు,) మార్చి 11 ప్రభాతవార్త** : అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు పూర్తిగా జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలోనే కొనసాగుతున్నాయని నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు., స్థానిక కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసిన తన తండ్రి ప్రసన్నకుమార్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను కోరారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ప్రజల ముంగిటికే పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీదే అన్నారు. గతంలో పింఛన్ పొందాలంటే జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇస్తేనే మంజూరయ్యేవన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అందుతున్నాయన్నారు. గ్రామంలో సచివాలయం వ్యవస్థ, రైతుభరోసా కేంద్రాలు ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికే సేవలు అందించేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారన్నారు. ఇటువంటి పరిపాలన మరలా రావాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని దీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్. శ్రీవాణి, ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, పంచాయతీ రాజ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, తో పాటు నేతలు ఉన్నారు. అంతకుముందు 60 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన సైడ్ కాలువ నిర్మాణాలకు శిలాఫలకం ఆవిష్కరించారు. అదేవిధంగా 43 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు 10 లక్షలతో నిర్మాణ చేపట్టిన స్వాగత ద్వారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, విజయసేనారెడ్డి, సర్పంచ్ లక్ష్మీకుమారి, , విజయసేనారెడ్డి, జుబేర్ బాషా, శ్రీధర్, జాషువా, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, వైసీపీ నేతలు అల్లంరాజా, జానాగౌడ్, మల్లికార్జున్‌రావు, దామర్ల, మధుసూదన్‌రావు, మాజీ సర్పంచ్ పుల్లయ్య, జొన్నవాడ దేవస్థానం మాజీ ట్రస్టీ సుప్రజల, తదితరులు ఉన్నారు.

## ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే



**కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త** : పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమని, ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే ఉంటాయని ఎంపీపీ టి. పార్వతి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు తమ సొంత నిధులు వెచ్చించి పరీక్షలకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఈ పాఠశాల విద్యార్థులు నియోజకవరగ స్థాయిలో ప్రథమ స్థానం సాధించారని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో జిల్లా స్థాయి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు నరసింహమూర్తి మాట్లాడుతూ త రెండు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని ఎంపీపీ అందజేస్తున్నారని ఇందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే స్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు ఉన్నారు.

## యువతకి తగు ప్రాధాన్యత కల్పిస్తా



**నెల్లూరు మార్చి 11, ప్రభాతవార్త–వైద్యం** టీడీపీలో చేరుతున్న యువతకి పార్టీలో తగు ప్రాధాన్యతని కల్పిస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తెలిపాడు. సోమవారం నగరంలోకి గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో, నారాయణ సమక్షంలో 39వ డివిజను టీడీపీ ఇన్‌చార్జ్ అన్నంగి ప్రసాద్ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన పలువురు యువకులు టీడీపీలో చేరారు. నారాయణ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించాడు. అనంతరం నారాయణ మాట్లాడుతూ వైసీపీని వీడి టీడీపీలో చేరడం సంతోషమన్నారు. యువత బంగారు భవిష్యత్తే లక్ష్యమన్నాడు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిల గెలుపు కోసం యువత కష్టపడి పనిచేయాలని కోరాడు.

## కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయ ప్రవేశానికి దరఖాస్తులు



**మర్రిపాడు, మార్చి11,ప్రభాతవార్త** : మండలంలోని కస్తూరీభాగాంధీ బా లికా విద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి 6వ తరగతి లో 40సీట్లు సప్తైఈ, ఇంటర్మీడియట్ అకౌంట్స్ అండ్ టాక్సేషన్ గ్రూప్‌లో మొదటి సంవత్సరం కోర్సుల్లో 40సీట్లు ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవచ్చని విద్యాలయ ప్రిన్స్‌పాల్ సి.హెచ్.లక్ష్మీదేవి తెలిపారు. అనాధ, బడిబయట పిల్లలు, డ్రాపవుట్స్(బడిమానేసినవారు) పేద ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్)జీవిస్తున్న బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. మార్చి 12 నుండి ఏప్రిల్ 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని లక్ష్మీదేవి తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్‌కోసం పరిగణించబడతాయన్నారు. ఎంపికైన విద్యార్థినిలకు ఫోన్‌మెసేజ్ ద్వా రా సమాచారం అందించబడుతుందన్నారు. కావున పనిచేసే మొబైల్ నెంబర్లు దరఖాస్తులో పొందుపరచాలని ఆమె కోరారు. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డు లో నేరుగా చూడవచ్చున్నారు. ఏమైనా సమస్యలు, సందేహాలుంటే సమీపంలోనికెజిబివి ప్రిన్స్‌పాల్‌ను గాని, 9000850953 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

## ఆనం, వేమిరెడ్డిని కలిసిన సాగరం నేతలు



అనంతసాగరం,మార్చి11,ప్రభాతవార్త : అనంతసాగరం మండలం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు పాతపాటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంచాలపిల , ముస్తాపురం, వరికుంటపాడు గ్రామాలకు చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ ఆనం రామనారాయణరెడ్డి, తెలుగుదేశం నెల్లూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని వారి నివాసాల్లో కలిశారు. ఈసందర్భంగా త్వరలో జరిగే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని ఆనం , వేమిరెడ్డి సూచించారని మధుసూదన్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఇరువురి నేతలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి విగ్రహ మందిరం ప్రారంభం



**కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త** : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాం గణంలో పాల్గున మాస సోమవారం పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతన సర స్వతి విగ్రహ మందిరాన్ని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తనయుడు నల్లపరెడ్డి రజిత్‌కు మార్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు.ప్రాత:కాలమునే సరస్వతి విగ్రహ్దానికి అర్చకులు శ్రీకాంతాచార్యుల, శేఖర్ స్వామి, జగదీష్, ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పచ్చిపాల సోదరులు. రాధాకృష్ణారెడ్డి , డాక్టర్ మల్లికార్జున్‌రెడలు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలను కోవూరులో చేపట్టడం జరిగిందన్నారు. పాటూరు రోడ్డులోని కైలాసభూమి అభివృద్ధి పచ్చిపాల శంకర్‌రెడ్డి గ్రంథాలయ అభివృద్ధి, ప్రస్తుతం ఈ బాలికోన్నత పాఠశాలకు తమ తల్లి పేరు పెట్టడమే కాకుండా సుమారు 3.95 లక్షలు వ్యయం చేసి ఈ మందిరాన్ని ఏర్పాటు చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఇప్పటికే ఈ బాలికోన్నత పాఠశాల నియోజకవర్గ స్థాయిలో మంచి పేరు అన్నింటా సాధించిందని, రానున్న రోజుల్లో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయికి ఈ పేరు రావాలని ఆకాంక్షించారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మా ట్లాడుతూ చిన్న మందిరం ఏర్పాటు చేయాలని సంకల్పించామని, అయితే ఇది కాస్త పెద్ద మొత్తంలో చేయ డం జరిగిందని, ఇందుకు సహకరించిన తమ బంధువులు, బుర్లా నరసమ్మ జ్ఞాపకార్థం గంగిరెడ్డి గిరిజమ్మతో పాటు పచ్చిపాల రామనాథమ్మ మనుమలు, మనుమరాళ్ల పూర్తిస్థాయిలో సహకరించారని, ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. తమ సోదరుడు డాక్టర్ పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని గత నాలుగు రోజుల పాటు ఈ సరస్వతి విగ్రహ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఇందుకు తమ పీఆర్‌కేఆర్ గ్రూపు సభ్యులు కూడా కృషి చేశారని, వారందరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డిని ఘనంగా శాలువా, పూలమాలతో సన్మానం చేశారు,. ట్రసు కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి ఎం పీపీ టి.పార్వతి, వైస్‌ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్ర సాద్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, విజయసేనారెడ్డి, సర్పంచ్ లక్ష్మీకుమారి, ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, విజయసేనారెడ్డి, జుబేర్ బాషా, వైసీపీ జిల్లా విభజన కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్, చిన్నా, శ్రీధర్, జాషువా, పెద్ద సంఖ్యలో నేతలు , కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద పడుగుపాడు సొసైటీ ఎంపిక



**కోవూరు, మార్చి 11 ప్రభాతవార్త** : కేంద్ర ప్రభుత్వం సహకార సొసైటీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయా లనే దిశగా అడుగులు వేసిందని, దీంతో పాటు సహకార శాఖకు సంబంధించి ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కావలి డిప్యూటీ రిజిస్ట్రార్ కె.యలమందారావు అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సహకార సొసైటీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలనే దిశగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రెండు సొసైటీలను తొలి దశలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపిక చేసిన ఈ సొసైటీలకు పూర్తిస్థాయిలో కంప్యూటరికరణ, ఆన్‌లైన్ సేవలు పూర్తిగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని సహకార సొసైటీలు మరింత ఆర్థికాభివృద్ధిని పెంపొందించేందుకు గానూ వారి ఆధ్వర్యంలో జనరిక్ మందుల షాపులు కామన్ సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేసి వీటి ద్వారా కనీసం ఒక శ్శాతం వడ్డీ సొసైటీలకు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా సొసైటీ పరిధిలో ఇటీవల కాలంలో నిర్మాణం చేపట్టిన గోదాములను సివిల్ సప్లయిస్ శాఖకు గానీ, ఎఫ్‌పీఐకు గానీ అద్దెకు ఇచ్చేలా ప్రణాళికలు కూడా రూపొం దించడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని సహకార సొసైటీలలో కంప్యూటీకరణ కార్యక్రమం జరు గుతుందని, దీనిని మరింత వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పడుగు పాడు సహకార సొసైటీ రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. అదేవిధంగా బంగారు ఆభర ణాలపై ఇప్పటివరకు 5 కోట్లపైగా రుణాలు కూడా అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో సొసైటీల్లో ఆన్‌లైన్ సేవలు మరింత వేగవంతం కానున్నాయన్నారు. దీని ద్వారా రైతులే తమ సొసైటీకి సం బంధించిన వివిధ కార్యక్రమాలను, విషయాలను ఫోన్ ద్వారా తెలుసుకునే సౌకర్యం కూడా రానుందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ఈ సొసైటీకి త్వరలో హార్డ్‌వేర్, కంప్యూటర్‌లు రానున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన సొసైటీలో ఏర్పాటు చేసి లాకర్ రూమ్‌ను కూడా నిశిత పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీఎల్‌సీవోలు ఎంవీ సుభాషిణి, కేవీ రమణయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నిర్మల, సీనియర్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, సుబ్రహ్మణ్యం, ఆమోస్, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పసుపులేటి గూటికి 150 మంది నడింపల్లి యువత



**కావలి రూరల్, మార్చి 11 ప్రభాతవార్త** పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ గూటికి కావలి రూరల్ మండలంలోని నడింపల్లి యువత దాదాపు 150 మంది టీం పసుపులేటి ఆధ్వర్యంలో సోమవారం చేరారు. కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుగుణమ్మ మాట్లాడుతూ మీ అందరికి పసుపులేటి సుధాకర్ అండగా వుంటారన్నారు. రానున్న ఎన్నికలలో పసుపులేటి సుధాకర్ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.పసుపులేటి సుధాకర్ సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పసుపులేటి సుధాకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పసుపులేటి వెంట నడుస్తామని యువత చెప్పడం చాలా సంతోషంగా వుందన్నారు. సుధాకర్ ఆశయం అన్ని రంగాలలో యువత ముందుండాలన్నదేనన్నారు. రానున్న రోజుల్లో అన్ని పార్టీల నుండి అధిక సంఖ్యలో పసుపులేటి నిలబడటం జరుగుతుందన్నారు.ఇటీవల టిడిపి కావలి నియోజకవర్గ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి పసుపులేటి సుధాకర్ వైసిపి పెట్టిన వ్యక్తిగా చెప్పడం జరిగిందన్నారు. ఆయన గతంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని చెప్పిన సాక్షాదారాలు మా వద్ద వున్నాయని ఇలాంటివి మాట్లాడటం మంచిది కాదని హెచ్చరించారు.

## బిసి హాస్టల్‌లో భక్తి శ్రద్దలతో సరస్వతీ పూజ



బుచ్చి మార్చి 11 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బిసి బాలికల వసతిగృహంలో అత్యంత భక్తి శ్రద్దలతో సరస్వతీ పూజను నిర్వహించారు.ఈ కార్యక్రమం సంక్షేమాధికారిణి లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం విద్యార్దులు కోలహలంగా పాటలు పాడుతు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్షేమాధికారిణి లక్ష్మీ మాట్లాడుతు పదోతరగతి విద్యార్దులందరు మంచి ఫలితాలు సాధించాలని సరస్వతీదేవి పూజి చేసినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్దినులతోపాటు,విద్యార్దినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ లు సీజ్



**వరికుంటపాడు, మార్చి 11,ప్రభాతవార్త** : మండలంలోని కనియం పాడు గ్రామం వద్ద నున్న పిల్లాపేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను రాత్రి వేళ తరలిస్తుండగా ఎస్సై తిరుపతయ్య దాడులు వరికుంటపాడు బస్‌స్టాండ్ సెంటర్ లో ఆదివారం అర్ధరాత్రి మూడు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొన్నారు.గత కొంత కాలంగా పిల్లాపేరు వాగు నుండి జెసిబిలు పెట్టి మరి ఇసుకను తరలిస్తున్నారనీ సమాచారంతోనే దాడులు చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకొని స్టేషన్ కు తరలించామన్నారు.కేసు నమోదు చేశామని ఎస్సై తిరుపతయ్య తెలిపారు.

